కబ్జాకాండ.. సామాన్యుడిపై బండ!

- 20 ఏండ్ల కిందటి జీపీ పర్మిషన్‌తో సర్కారు భూమికి ఎసరు
- 20 లక్షల చొప్పున వంద గజాలు అమ్ముతున్న అక్రమార్కులు
- తక్కువ ధరకు వస్తున్నాయంటూ కొనుగోలు చేస్తున్న సామాన్యులు
- స్థానికుల ఫిర్యాదుతో అక్రమ నిర్మాణాలుగా తహసీల్దార్ నిర్ధారణ
- కూల్చివేతలకు బలగాలతో రక్షణ ఇవ్వాలంటూ పోలీసులకు లేఖ
- బాలాపూర్‌లోని కుర్మల్‌గూడలో ఆలస్యంగా మేల్కొన్న అధికారులు

రంగారెడ్డి జిల్లా కుర్మల్‌గూడ గ్రామంలో సర్వే నంబర్ 46లోని ప్రభుత్వ భూమి

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 26 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ భూములను కాపాడాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. 20 ఏండ్ల కిందటి జీపీ పర్మిషన్‌తో ఏకంగా సర్కారు భూములకే ఎసరుపెడుతున్నారు. అడ్డదారిన విద్యుత్తు మీటర్లు, ఇంటి నంబర్లు తెచ్చుకొని సక్రమమంటూ అమ్మకాలకు పెడుతున్నారు. బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే తక్కువకు వస్తుందనే ఆశతో సామాన్యులు సులువుగా వారి బుట్టలో పడుతున్నారు. తీరా... ఫిర్యాదులు రాగానే అధికార యంత్రాంగం నిద్రలేస్తున్నది. ఇది ప్రభుత్వ భూమైనందున అక్రమ నిర్మాణంటూ తేల్చి చెప్తున్నది. పుణ్యకాలం కాస్తా గడిచిపోవడంతో పైసా పైసా కూడబెట్టుకున్న సామాన్యుడు సమిధగా మారుతున్నాడు. సర్కారు భూముల పేరిట అక్రమార్కులు కోట్లు గడిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవిన్యూ డివిజన్ బాలాపూర్ మండలంలోని కుర్మల్‌గూడలోని పదెకరాలకు పైగా ప్రభుత్వ భూమిలో ఇదే తంతు జరిగింది. హెచ్ఎండీఏ అధికారికలేఅవుట్‌కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి రోజుల వ్యవధిలోనే హారతి కర్పూరంలా కరిగిపోతున్నా ఆదిలోనే అడ్డుకోవడంలో యంత్రాంగం విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తీరా.. పలు నిర్మాణాలు వెలిసిన తర్వాత తాజాగా వాటిని కూల్చివేసేందుకు పోలీసు బలగాలు కావాలని లేఖ రాయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

పాత ఇండ్ల పట్టా జిరాక్స్‌తో నకిలీ డాక్యుమెంట్స్

కుర్మల్‌గూడ గ్రామ పరిధిలోని 46 సర్వేనెంబరులో సుమారు 36 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. ఇందులో కొన్ని దశాబ్దాల కిందట ఏడెనిమిది ఎకరాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేశారు. మిగిలిన దానిలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ 16.30 ఎకరాల్లో అధికారికంగా లేఅవుట్ చేసింది. 2022లో లేఅవుట్ చేసి... 2023లో ఈ-వేలం ద్వారా అనేక ప్లాట్లను విక్రయించింది. ఇందులో చదరపు గజం గరిష్ఠంగా రూ.33వేల వరకు ధర పలికిందంటే ఎంత విలువ ఉన్న భూములో అర్థం చేసుకోవచ్చు. కాగా, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, హెచ్ఎండీఏకు లేఅవుట్ పోగా... ఈ సర్వేనంబర్‌లో దాదాపు 12-13 ఎకరాల భూములు ఖాళీగానే ఉన్నాయి. వీటిపై అక్రమార్కుల కన్నుపడింది. రోజుకు కొంత చొప్పున నెమ్మదిగా ఈ భూములకు ఎసరు పెడుతున్నా రు. వాస్తవానికి 2013 వరకు కుర్మల్‌గూడ గ్రా మపంచాయతీగా ఉన్నది. అదే సంవత్సరంలో ఈ గ్రామాన్ని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. దీంతో పాత ఇండ్ల పట్టాల జిరాక్స్‌లతో నకిలీ డాక్యుమెంట్లు, 2005నాటి సర్పంచ్ హయాంలో ఇచ్చినట్టుగా నకిలీ పొజిషన్ సర్టిఫికెట్లు తయారుచేసి వంద గజాల చొప్పున ప్లాట్లను చేసి విక్రయించడం మొదలుపెట్టారు. హెచ్ఎండీఏ వేలంలో గజం రూ.30వేలకు పైగా అమ్ముడుపోయిందంటూ వంద గజాల ప్లాట్లను రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలకు అమ్ముతున్నారు. దీంతో తక్కువ ధరకు వస్తున్నాయంటూ కొనుగోలు చేసి సామాన్యులు సులువుగా మోసపోతున్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

అక్రమార్కులకు ఊతమిస్తున్న అధికారులు

వాస్తవానికి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత అన్ని శాఖలపైనా ఉంటుంది. కానీ కొన్ని శాఖల అధికారుల తీరు అక్రమార్కులకు వరంగా మారింది. సరైన డాక్యుమెంట్లు లేకుండా.. అసలు అది ప్రభుత్వ భూమా? పట్టా భూమా? ఇవేవీ చూడకుండానే విద్యుత్తు శాఖ నుంచి కరెంటు మీటరు జారీ అవుతున్నది. కింది స్థాయి యంత్రాంగం డబ్బులు దండుకొని కేవలం వారం రోజుల్లోనే మీటరు, కరెంటు కనెక్షన్ ఇస్తున్నారు. దీంతో ఈ భూముల్లో రాత్రికి రాత్రి నిర్మాణాలు వెలుస్తున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ సైతం ఇంటి నంబర్లు ఇచ్చి అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నది. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు వెలిసినప్పటికీ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పలువురికి ఇండ్ల నంబరు కూడా కేటాయించడం గమనార్హం.

చర్యలకు దిగేలోపే ఇబ్బడిముబ్బడిగా

అధికార యంత్రాంగం చూసీ చూడనట్టుగా వ్యవహరించడంతో చివరకు స్థానికులు కొందరు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్డీవో ఆదేశానుసారం ఎట్టకేలకు కొన్నిరోజుల కిందట క్షేత్రస్థాయిలో పరిశీలించిన బాలాపూర్ తహసీల్దార్ ఏకంగా 50 అక్రమ నిర్మాణాలు వెలిసినట్టుగా గుర్తించినట్టు తెలిసింది. అయితే వాస్తవానికి వెంటనే వాటిని కూల్చివేయాల్సి ఉండగా... పోలీసుల రక్షణతో కూల్చివేతలు చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ నెల 22న సర్వే నంబర్ 46లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు పోలీసు బలగాల సహకారాన్ని అందించాలని బాలాపూర్ తహసీల్దార్ మాధవీరెడ్డి ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు లేఖ రాశారు. అయితే ఆరోజు అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా వేడుకలు జరుగుతున్నందున బలగాలను ఇవ్వలేమని చెప్పారు. ఆ తర్వాతైనా కూల్చివేతలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ నేటికీ అవి కార్యరూపం దాల్చలేదు. దీంతో రాత్రికి రాత్రి మరిన్ని అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అమాయకులు లక్షల రూపాయలు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. కాగా దీనిపై బాలాపూర్ తహసీల్దార్ మాధవీరెడ్డిని 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా... కూల్చివేతలు చేపట్టాలంటే పోలీసుల సహకారం కావాలని, అం దుకే బలగాలను ఇవ్వాలని కోరామని చెప్పారు. ఇప్పటి వరకు పోలీసులనుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. ఆదిబట్ల సీఐని సంప్రదించగా.. తగినంత బలగాలు లేనందున తాము వెంటనే ఇవ్వలేకపోయామని, రెండు, మూడు రోజుల్లో ఇస్తామని చెప్పారు.

నేడు ధరణి కమిటీ భేటీ

హైదరాబాద్, జనవరి26 (నమస్తే తెలంగాణ): ధరణి పునర్నిర్మాణ కమిటీ శనివారం సచివాలయంలో మరోసారి సమావేశం కానున్నది. ఈసారి అటవీ, గిరిజన సంక్షేమ, వ్యవసాయ శాఖ అధికారులు హాజరుకానున్నారు. ధరణిలో క్షేత్రస్థాయి సమస్యల గురించి ఇటీవల కలెక్టర్ల సమావేశంలో కొన్ని వివరాలు సేకరించిన కమిటీ.. రెవెన్యూ శాఖతో సంబంధం ఉన్న ఇతర శాఖలపై దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా అటవీ భూములు, సరిహద్దులకు సంబంధించి ధరణిలో ఉన్న వివరాలు, పోర్టల్‌తో కలిగిన ప్రయోజనం, లోపాలు ఏవైనా ఉన్నాయా? వంటి వివరాలను కమిటీ చర్చించనున్నది. పోడు భూములు, పట్టాలు, రికార్డుల నిర్వహణ తదితరు అంశాలపై వివరాలు సేకరించనున్నది. రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న విధానంపై ఆరా తీయనున్నది.

హైకోర్టు జడ్జీల జగడంపై నేడు సుప్రీం విచారణ

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైద్య కళాశాలలు, హాస్పిటల్స్‌లో ఎంబీబీఎస్ ప్రవేశాల్లో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కలకత్తా హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు స్వీయ విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలపై సింగిల్ జడ్జి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ విచారణ జరిపి, సీబీఐ దర్యాప్తునకు మొదట్లో ఆదేశించారు. అయితే ఈ ఆదేశాలను నిలిపేస్తూ జస్టిస్ సౌమేన్ సేన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలిచ్చింది. ఈ డివిజన్ బెంచ్ ఆదేశాలు చట్టవిరుద్ధమని పేర్కొంటూ జస్టిస్ గంగోపాధ్యాయ్ రెండోసారి సీబీఐ దర్యాప్తునకు ఆదేశించారు. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సీనియర్ జడ్జిల ధర్మాసనం శుక్రవారం స్పందించింది. దీనిపై శనివారం ప్రత్యేకంగా విచారణ జరుపుతామని తెలిపింది. జస్టిస్ గంగోపాధ్యాయ రెండోసారి (గురువారం) ఇచ్చిన ఆదేశాల్లో జస్టిస్ సౌమేన్ సేన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. జస్టిస్ సేన్ పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ కోసం పని చేస్తున్నారని ఆరోపించారు.

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH
(Autonomous Institute of the Department of Atomic Energy, Government of India)
Survey No.36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad 500046 Ph: 040-70171000 Website: www.tifrh.res.in

Advertisement No. 2024/01

Applications are invited for the following posts tenable at Hyderabad. Please visit our website for application details and prescribed requirements https://recruitment.tifrh.res.in/applicants/

S.I No	Name of the Post	Reservation UR	SC	ST	OBC	PwBD	EWS	Age Below	Pay
1.	Project Scientific Officer (R)	1	-	-	-	-	-	20 Years	Rs.77,000/- Consolidated Pay (Including HRA of Rs.11,567/-)

Online applications must be submitted on (or) before 16th February 2024 and applications by post must reach to the Administrative Officer, Tata Institute of Fundamental Research, Survey No.36/P Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 500 046 on (or) before 16th February 2024. Applicants who are required to send the applications by post must super scribe the post applied for, advertisement no. on the envelope. The format of the application is as prescribed for online applications.

Sd/- Administrative Officer

రాడార్‌తో మూసీకి మరణశాసనమే

మొదటిపేజీ తరువాయి...

చెప్పారు. రాడార్ కేంద్రం ఏర్పాటుపై పురుషోత్తంరెడ్డి 'నమస్తే తెలంగాణ'తో పలు విషయాలు పంచుకొన్నారు.

మూసీకి నీళ్లెట్లా వస్తాయి?

మూసీ నది జన్మస్థానం వికారాబాద్ అడవులు. సోర్స్ ఆఫ్ ద రివర్ ఇక్కడి అడవులే. ఈ అడవులను మౌత్ ఆఫ్ ద రివర్‌గా కూడా చెప్పవచ్చు. నది సోర్స్‌ను దెబ్బతీయొద్దు. అది దెబ్బతింటే నది పూర్తిగా ఎండిపోతుంది. ప్రకృతిసిద్ధంగా ఈ అడవుల్లో నీటి ఊటలు (స్పింగ్స్) ఉంటాయి. వీటి నుంచే నీళ్లు అడవుల్లో పారుతుంటాయి. ఇక్కడి దామగుండం పరిసరాల్లో కూడా కోనేరు ఉన్నది. అక్కడ సీజన్‌తో సంబంధం లేకుండా నీళ్లు ఉంటాయి. అనంతగిరిలోని అనంతపద్మనాభస్వామి కోనేరు వద్ద కూడా ప్రకృతిసిద్ధంగా ఉండే ఊటలు కనిపిస్తాయి. వీటి నుంచే మూసీకి నీళ్లు వస్తాయి. మూసీ జన్మస్థానంలోని అడవులను నరికివేస్తే మరి మూసీ ఎట్లా పారుతుంది? గండిపేట వంటి జలాశయాలకు నీళ్లు ఎట్లా వస్తాయి? అడవులను నరకడం వల్ల కలిగే అనర్థాలు వెంటనే తెలియకపోవచ్చు. భవిష్యత్తుకు ఇబ్బంది. ఒక పరిశ్రమను ఏర్పాటు చేసే సమయంలో వీటన్నింటినీ అంచనా వేయాలి. 'ది సోర్స్ ఆఫ్ రివర్ ఈజ్ ఆల్వేస్ ఈజ్ ఎకో సెన్సిటివ్ జోన్' అని పార్లమెంటు కూడా సూత్రీకరించింది. ఏ నదికైనా ముఖ్యమైనది అది పుట్టిన ప్రదేశమే. దానిని ఎకో సెన్సిటివ్ ఏరియా అంటారు. గంగానది జన్మస్థానం వద్ద 150 చదరపు కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించింది. గంగోత్రి, యుమునోత్రి ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉన్నపుడు మన మూసీ నది పుట్టిన ప్రాంతం ఎందుకు ఎకో సెన్సిటివ్ జోన్ కాదు? ఎకో సెన్సిటివ్ జోన్‌లో కేంద్రమే రాడార్ కేంద్రాన్ని ఎలా పెడుతుంది? దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలి.

నేవీ రాడార్ ఏర్పాటుచేయబోయే దామగుండం అటవీ ప్రాంతం

ప్రజల మద్దతుంటేనే సాధ్యం

దామగుండంలో జరుగుతున్నదానిపై మేం కొంతమందిమి స్థానికులను చైతన్యపరిచేందుకు ప్రయత్నిస్తున్నాం. నేను అనేకసార్లు స్వయంగా వెళ్లి వచ్చాను. సదస్సులు, సమావేశాలు పెట్టినం. కానీ, అక్కడున్న రాజకీయ కారణాలో, మరేమిటోకానీ ప్రజల నుంచి మేం ఆశించినంత స్పందన రాలేదు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న వీఎల్ఎఫ్ రాడార్ సిస్టంవల్ల కలిగే అనర్థాల గురించి ఎంత చెప్పినా వాళ్లకు అర్థం అవ్వడంలేదు. అయితే, కొంత చైతన్యం మాత్రం తీసుకురాగలిగాం. ప్రజల మద్దతు ఉంటేనే ఏదైనా సమస్యపై పోరాటం చేయగలం. నల్లగొండలో యురేనియం కోసం తవ్వకాలు చేస్తామంటే మేం ఉద్యమించి ఆపించినం. అక్కడ ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. దామగుండం, పరిగి ప్రాంతాల్లో అనుకున్నమేర స్పందన కనిపించలేదు.

2 వేల ఎకరాలకు గోడ కడితే స్థానికుల ప్రవేశం ఎలా?

దామగుండంలో రెండువేల ఎకరాలకుపైగా అటవీ భూములను నేవీకి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడేమో ఉద్యోగాలకు, లోపల ఉన్నగుడికి ప్రజలు ఎవరైనా ఎప్పుడైనా వెళ్లి రావచ్చని చెప్తున్నారు. కానీ, 2 వేల ఎకరాల భూమి చుట్టూ ప్రహరీ గోడ కడితే స్థానికులు ఎలా వెళ్లి రాగలరు? నిజంగానే రానిస్తారా? ఇప్పుడున్న అడవి అక్కడి స్థానికంగా ఉన్న పదుల గ్రామాల ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగపడుతున్నది. పశుగ్రాసాన్ని అక్కడ నుంచి తెచ్చుకుంటారు. పండ్లు, మొక్కలు, వంట చెరుకు.. ఇలా అనేకం తెచ్చుకుంటారు. అక్కడ వాళ్లు తరతరాలుగా పూజిస్తున్న దేవతల గుళ్లున్నాయి. పూజలు చేసుకుంటారు. జాతరలు చేసుకుంటారు. మరి నేవీవాళ్లకు ఆ అడవిని అప్పగిస్తే ఇది సాధ్యమవుతుందా?

ప్రజలను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత కాదా?

> ఇప్పుడు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది. ప్రభుత్వం దామగుండం రాడార్ కేంద్రంపై దృష్టిసారించాలి. ఇది పబ్లిక్ ఇష్యూ. ప్రజల కోణంలో వాళ్లు ఆలోచించాలి. మూసీని కాపాడుకోకుంటే ప్రభుత్వం ఉన్నది దేని కోసం? ప్రజలను కాపాడుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి.

రాడార్లను ఇక్కడే ఎందుకు పెట్టాలి?

లో ఫ్రీక్వెన్సీ రాడార్‌ను వికారాబాద్ అడవుల్లోనే ఎందుకు పెట్టాలి? ఇదేమన్న వ్యూహాత్మక ప్రాంతమా? భారత దేశంలో దీనికి అనువైన ప్రాంతాలేమీ లేవా? జనావాసాలు లేని ద్వీపాలు దేశంలో అనేకం ఉన్నాయి కదా? అక్కడ పెట్టుకోవచ్చు. నది దగ్గరే ఎందుకు పెట్టాలి? ప్రకృతిని ధ్వంసం చేయవద్దు. ఇది మంచిది కాదు.

పాత టెక్నాలజీ కోసం అడవులను నరుకుతారా?

ఎక్స్‌ట్రీం లో ఫ్రీక్వెన్సీ రాడార్ అన్నది కాలం చెల్లిన టెక్నాలజీ. సాధారణంగా ఇలాంటి వాటిని గట్టిరాయి ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేస్తారు. ఈ సాంకేతికత చాలా పురాతనమైనది. మొత్తం ప్రపంచం ఈ విధానాన్ని తిరస్కరించింది. అమెరికాలో అయిదుచోట్ల ఈ తరహా రాడార్లను తీసివేశారు. మసాచుసెట్స్, కాలిఫోర్నియా, న్యూయార్క్ తదితర ప్రాంతాల్లో ప్రజల నిరసనలతో వీటిని తీసేశారు. ఇప్పుడు శాటిలైట్లతోనే అవసరమైన సమాచారాన్ని తీసుకుంటున్నారు. మనం కూడా ఒకప్పుడు ల్యాండ్ ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు మొబైల్ ఫోన్లను వాడుతున్నాం. అలాగే ఇక్కడ వీఎల్ఎఫ్, ఈఎల్ఎఫ్ టెక్నాలజీలు కూడా. వేల కిలోమీటర్ల దూరంలో, సముద్రగర్భంలో ఉండే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడి నుంచి మానిటరింగ్ చేయడం బాగానే ఉన్నది కానీ, వాడుతున్న టెక్నాలజీనే కాలం చెల్లింది. అత్యాధునిక టెక్నాలజీని భారత ప్రభుత్వం ఉపయోగించుకుంటే మానవజాతికి జరిగే నష్టం తగ్గుతుంది' అని వివరించారు.

యూపీఏ హయాంలో పర్యావరణ చట్టాలు నిర్వీర్యం

సాధారణంగా ఏదైనా ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నపుడు అటవీ భూములను తీసుకునే సందర్భంలో చట్ట ప్రకారం ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఈఐఏ) చేయాలి. ఆ తర్వాత ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. ఇవి ఒరిజినల్ చట్టాలు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా పర్యావరణ చట్టాలను చాలావరకు నిర్వీర్యం చేశారు. మనదేశంలో దురదృష్టం ఏమిటంటే అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకరకమైన అభివృద్ధిని మాత్రమే కోరుకుంటాయి. ఎంతసేపు పెద్ద ఇండస్ట్రీస్ వాళ్లు చెప్పేదే అభివృద్ధి అనుకుంటారు. భారీ పెట్టుబడులు పెట్టే వారి ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారు. భవిష్యత్తుతరాల గురించి, పర్యావరణం గురించి ఆలోచించరు. ఇలాంటి చర్యల వల్ల పెద్దపెద్ద సంక్షోభాలు వస్తాయి. పర్యావరణంపై అవగాహన ఉన్నవాళ్లు ఎవరైనా న్యాయస్థానాల్లో కొట్లాడి ఏదైనా ఆర్డర్ తెస్తే వాటిని ప్రభుత్వాలు అమలు చేయవు. అలాంటప్పుడు కొట్లాడేవాళ్లకు పనిచేయాలన్న ఉత్సాహం తగ్గిపోతుంది.

నేటి నుంచి బీఆర్ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశాలు

- హాజరుకానున్న పార్టీ ముఖ్య నాయకులు
- ఫిబ్రవరి 10 వరకు పూర్తయ్యే విధంగా ప్రణాళిక

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశాలు నేటి నుంచి (శనివారం) ప్రారంభంకానున్నాయి. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్ష, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ పటిష్ఠతకు తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తల సలహాలు, సూచనలను స్వీకరిస్తారు. ఈ సమావేశాలకు వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు, మాజీ మంత్రులు టీ హరీశ్ రావు, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కడియం శ్రీహరి, వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, ఎల్ రమణ హాజరుకానున్నారు. తెలంగాణభవన్‌లో ప్రతిరోజు ఒకటి చొప్పున లోక్‌సభ నియోజకవర్గాలవారీగా సన్నాహక సమావేశాలను నిర్వహించింది. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. ఈ సమావేశాలకు పార్టీ శ్రేణులనుంచి అద్భుతమైన స్పందన రావడం, వారిలోని ఉత్సాహాన్ని చూసిన పార్టీ నాయకత్వం దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలోనూ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి, వాటిని క్రోడీకరించి పార్టీ అధినేత కేసీఆర్‌కు నివేదించనున్నారు.

27వ తేదీన..

సిద్దిపేట నియోజకవర్గ సమావేశానికి మాజీ మంత్రి టీ హరీశ్‌రావు, బోథ్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వనపర్తికి మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నల్లగొండ నియోజకవర్గానికి మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హాజరుకానున్నారు.

28వ తేదీన..

మెదక్ నియోజకవర్గ సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సిరిసిల్లకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ముషీరాబాద్‌కు ఎమ్మెల్సీ ఎల్ రమణ, పాలకుర్తి నియోజకవర్గ సమావేశానికి మాజీ మంత్రి టీ హరీశ్‌రావు హాజరవుతారు.

29వ తేదీన..

ఆలేరు నియోజకవర్గ సమావేశానికి మాజీ స్పీకర్ ఎస్ మధుసూదనాచారి, నర్సంపేటకు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఖైతరాబాద్‌కు మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, జగిత్యాలకు మాజీ మంత్రి హరీశ్‌రావు, వికారాబాద్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జుక్కల్‌కు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వర్ధన్నపేటకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, చేవేళ్ల నియోజకవర్గ సమావేశాలకు కేటీఆర్ హాజరవుతారు.

మైనార్టీ కమిటీ సమావేశం..

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ రాష్ట్రస్థాయి సమావేశాన్ని శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ హాజరు కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గస్థాయిలో మైనార్టీల సమావేశాలు నిర్వహించాలని, బీజేపీ, కాంగ్రెస్ మైత్రిని వివరించాలని నిర్ణయించారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి సెక్యులర్‌పార్టీగా ఉన్నదని, గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ దుష్ప్రచారం చేశారని, దానిని తిప్పికొట్టడంపై సమావేశంలో చర్చించనున్నారు. దీనికోసం రాబోయే రోజుల్లో మైనార్టీలు ఎక్కువగా ఉన్న దగ్గర సమావేశాలు నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఇచ్చిన ప్రాధాన్యత, పథకాలు, మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత వరకు ఒక్క మైనార్టీని కూడా మంత్రివర్గంలోకి తీసుకోలేదని, ఓట్ల కోసం వాడుకోవడం తప్ప ఏమీ చేయడంలేదని వివరించనున్నారు. ప్రతి జిల్లా నుంచి ముఖ్యనాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించారు.

भारत सरकार
अंतरिक्ष विभाग
राष्ट्रीय सुदूर संवेदन केंद्र
हैदराबाद 500 037, तेलंगाना भारत
टेलीफोन : +040-23884173 / 74
फैक्स : +040-23884179

Government of India
Department of Space
National Remote Sensing Centre
Balanagar, Hyderabad – 500 037, Telangana, India
Telephone: +040-23884173 / 74
Fax: +040-23884179

निर्माण एवं अनुरक्षण समूह / CONSTRUCTION & MAINTENANCE GROUP
ई-निविदा नोटिस / e-TENDER NOTICE

समूह प्रधान, सीएमजी, एनआरएससी, हैदराबाद द्वारा निम्नलिखित कार्यों के लिए ऑन लाइन निविदा आमंत्रित की जाती है।
Online tenders are invited by the Gr. Head CMG, NRSC, Hyderabad for the following works:

एनआईटी सं. NIT No.	कार्य का नाम / Name of work	अनुमानित प्राक्कलित लागत Approximate Estimated Cost (Rs.)	निविदा दस्तावेज डाउनलोड करने की अवधि Period during which the tender document can be downloaded	बोली अपलोड करने की अंतिम तिथि Last date for Bid uploading
NRSC/CMG/NIT/ET/65/23063/2023-24	एनआरएससी बालानगर, पुराने हवाई अड्डे और बैरक सिमापुर परिसरों, हैदराबाद में बिजली और एसए कंडीशनिंग सिस्टम के दिन प्रतिदिन के संचालन और इलेक्ट्रिकल सिस्टम के अनुरक्षण हेतु सहायता सेवाएं प्रदान करने के लिए अस्थायी और अंशकालिक संविदा। Temporary and part time contract for providing support services for carrying out day to day operation of electrical and air conditioning systems and maintenance of electrical systems at NRSC Balanagar, Old Airport and Barracks Miyapur campuses, Hyderabad.	रु. 142.60 लाख / Lakhs (तीन वर्ष की अवधि के लिए / For Three Years)	From : 27.01.2024 से To : 05.02.2024 तक	Up to 09.02.2024 16:00 बजे / Hrs
NRSC/CMG/NIT/ET/64/23064/2023-24	एनआरएससी बालानगर, जनसंपर्क सुविधा, बीडीएल्ला और पुराने हवाई अड्डे परिसरों में संघटक एसी सिस्टम, पैकेज इकाइयों, वीआरएफ एसी सिस्टम, डक्टेबल एसी सिस्टम, प्रिसिजन एसी सिस्टम और कोल्ड स्टोरेज सुविधाओं के लिए अस्थायी और अंशकालिक व्यापक वार्षिक अनुरक्षण संविदा। Temporary and part time comprehensive annual maintenance contract for the central AC plant, Package units, VRF AC system, Ductable AC system, Precision AC system and cold storage facilities at NRSC Balanagar, Outreach facility jeedimetla and Old airport campuses.	रु. 75.70 लाख / Lakhs (तीन वर्ष की अवधि के लिए / For Three Years)	From : 27.01.2024 से To : 05.02.2024 तक	Up to 09.02.2024 16:00 बजे / Hrs

निविदा एनआईटी एवं पात्रता मानदंड, ईएमडी बोली संबंधित प्रलेख आदि www.tenderwizard.com/ISRO पोर्टल से देखा/डाउनलोड किया जा सकता है। किसी प्रकार के संशोधन, समय विस्तार, स्पष्टीकरण आदि वेबसाइट पर अपलोड किया जाएगा और किसी समाचार पत्र में प्रकाशित नहीं किया जाएगा। बोलीदाता अद्यतन जानकारी हेतु नियमित रूप से वेबसाइट देखें।

Detailed NIT and eligibility criteria, EMD bidding document, etc. can be viewed /download from www.tenderwizard.com/ISRO portal. All amendments, time extension, clarifications, etc. will be uploaded on website and will not be published in newspapers. Bidders should regularly visit website to keep themselves updated.

कार्य प्रभारित